**పత్రికా ప్రకటన** **తేది.03.08.2017.**

# బ్లేడ్ బ్యాచ్ వారికి కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ది.03.08.2017న నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో అల్లర్లు, దోపిడీలు, హత్యలు, బెదిరింపులు, కిడ్నాప్, కొట్లాటలు, తదితర వివిధ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘవిద్రోహశక్తులపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో బ్లేడ్ బ్యాచ్ వారికి ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో భాంగంగా బ్లేడ్ బ్యాచ్ వారిని, పోలీసుస్టేషన్‌లో కేసులలో ఉన్నవారిని, నేర ప్రవృత్తి గలవారిని, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి పోలీస్ అధికారులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత నేర ప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని, బ్లేడ్ బ్యాచ్ వారిపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగిందని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

ఈ క్రమంలో వెస్ట్‌జోన్ పరిధిలోని ఒన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలోని బ్లేడ్ బ్యాచ్ వారిని 31 మందిని అదుపులోనికి తీసుకుని వీరందరికి ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ డి.సి.పి-2 శ్రీ కాంతి రాణా టాటా ఐపిఎస్ గారు, వెస్ట్ జోన్ ఏసిపి శ్రీ జి.రామకృష్ణ గారు, ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

---xxx---